సంపుటి : 8
సంచిక : 65
పేజీలు : 3

మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...

మంగళవారం 23 సెప్టెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in


# సంకల్పం ఉంటే ఎన్నయినా మంచి పనులు



- విశాఖలో పర్యటించిన ముఖ్యమంత్రి
- 28వ ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుప్రారంభం

**టి మీడియా,సెప్టెంబర్ 22,విశాఖ :**

విశాఖ నగరం మరోసారి సాంకేతికతకు వేదికైంది. 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిటల్ ఏపీ సంచికను ఆయన ఆవిష్కరించారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు ఇవాళ, రేపు విశాఖ వేదికగా కొనసాగనుంది. "సివిల్ సర్వీస్ అండ్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్" థీమ్‌తో జరుగుతున్న ఈ సమావేశంలో ఏఐ, సైబర్ సెక్యూరిటీ, పౌరసేవలు, అగ్రి-స్టాక్ వంటి విభిన్న అంశాలపై నిపుణులు చర్చించనున్నారు.

### సాంకేతికతలో ఏపీ ప్రత్యేకత

చంద్రబాబు మాట్లాడుతూ నేటి కాలంలో ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉన్నాయని, ఇది పాలనలో విప్లవాత్మక మార్పుకు నిదర్శనమని చెప్పారు. ఐటీ రంగంలో భారతీయులకు ఉన్న నైపుణ్యం, ప్రతిభ ప్రపంచానికి గర్వకారణమని పేర్కొన్నారు. నాలెడ్జ్ ఎకానమీకి తన పాలనలోనే ప్రాధాన్యం ఇచ్చినందువల్లే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందని ఆయన గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంలో ఉన్న భారతీయుల్లో దాదాపు 30 శాతం మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారేనని తెలిపారు. "ప్రపంచంలోని నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారత్‌కు చెందినవారు, వారిలో ప్రతి నలుగురిలో ఒకరు ఏపీవారు కావడం విశేషం" అని అన్నారు.

### అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్

ప్రఖ్యాత ఐటీ సంస్థల సహకారంతో అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఏర్పాటు జరుగుతోందని చంద్రబాబు వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్ వంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెట్టి రాష్ట్రాన్ని కొత్త దిశగా తీసుకెళ్లడమే తమ లక్ష్యమని వివరించారు.

### సమగ్ర అభివృద్ధి వైపు అడుగులు

ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్రం ముందుకు సాగుతోందని సీఎం అన్నారు. వాట్సప్ గవర్నెన్స్, స్టార్టప్‌లకు విస్తృత అవకాశాలు కల్పించడం, అత్యాధునిక "సంజీవని సేవలు" ద్వారా వైద్యాన్ని ఇంటి వద్దకే చేరవేయడం వంటి పథకాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలోనూ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని సీఎం గుర్తుచేశారు. ధనిక, పేద తేడా లేకుండా యూనివర్శల్ హెల్త్ పాలసీ అమలు జరుగుతోందని, దీని ద్వారా ప్రతి కుటుంబానికి రూ.2.50 లక్షల వరకు నగదు రహిత వైద్యసేవలు అందుతున్నాయని వివరించారు. అదేవిధంగా, ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద పేదవారికి రూ.25 లక్షల వరకు చికిత్స అందిస్తోందని చెప్పారు.


### భవిష్యత్ దిశ

సాంకేతికత, మౌలిక సదుపాయాల కల్పనతో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారుతున్నాయని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. పోటీ ప్రపంచంలో వినూత్న నిర్ణయాలు మాత్రమే సత్ఫలితాలు ఇస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో స్టార్టప్‌లు, ఐటీ రంగం, క్వాంటమ్ టెక్నాలజీ, ఆరోగ్య రంగం అభివృద్ధి ద్వారా ప్రతి కుటుంబానికి, ప్రతి యువకుడికి కొత్త అవకాశాలు సృష్టించడం ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. విశాఖలో జరుగుతున్న ఈ సదస్సు కేవలం చర్చలకే పరిమితం కాకుండా, భవిష్యత్ పాలనలో తీసుకోవాల్సిన కొత్త నిర్ణయాలకు మార్గదర్శకంగా ఉండనుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అభివృద్ధి వదిలేయడం కాంగ్రెస్ అలవాటు

- అందుకే ఈశాన్య రాష్ట్రాలు పరిస్థితి ఇలా
- ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు

**టీ మీడియా ,సెప్టెంబర్ 22,షియోమీ :**



కష్టతరమైన అభివృద్ధి పనులను వదిలేయడం కాంగ్రెస్ పార్టీకున్న 'స్వాభావికమైన అలవాటు' అని, దీని వల్ల ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. అరుణాచల్?ప్రదేశ్?లోని ఇటానగర్?లో రూ.5,100 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించిన మోదీ, ఇందిరా గాంధీ పార్క్?లో జరిగిన ర్యాలీలో ప్రసంగించారు. ఈ సందర్భంగా, 'నవరాత్రి మొదటి రోజు నుంచి జీఎస్టీ 2.0 అమల్లోకి రావడం, దైనందిన వస్తు, సేవల రేట్లు తగ్గడంతో, పండుగ సీజన్?లో ప్రజలు డబుల్ బొనాంజా పొందుతారని' మోదీ పేర్కొన్నారు. ఒకప్పుడు ఎవరూ ఊహించని సెలా సొరంగం ఇప్పుడు సాకారమైంది. ఇది అరుణాచల్?ప్రదేశ్?కు గర్వకారణమైన గుర్తింపు. హొలోంగి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్? నిర్మించాం. అందువల్ల నేరుగా ఇక్కడి నుంచి నేరుగా దిల్లీకి విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. దీని వల్ల విద్యార్థులు, పర్యాటకుల ప్రయాణం ఎంతో

మిగతా 3లో..

# సింగరేణి ఉద్యోగులకు దసరా బొనాంజా

- ఒక్కో ఉద్యోగికి రూ.1,95,610 బోనస్

**టీ మీడియా ,సెప్టెంబర్ 22, హైదరాబాద్ బ్యూరో :**



దేశానికి వెలుగులు ఇవ్వడంలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర, దేశ ఆదాయంలో సింగరేణి సంస్థ కృషి ఎంతో ఉందని చెప్పారు. సింగరేణి శాశ్వత ఉద్యోగులకు బోనస్‌గా రూ.1,95,610 పంపిణీ చేస్తామన్నారు. సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు పంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. మొత్తం 71 వేల మంది సింగరేణి ఉద్యోగులకు దసరా బోనస్ పంపిణీ చేస్తామన్న ఆయన, మొత్తంగా రూ.819 కోట్లను సింగరేణి కార్మికులకు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.సింగరేణిలో 41 వేల మంది శాశ్వత ఉద్యోగులకు రూ.1,95,610 చొప్పున, 30 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు రూ.5,500 చొప్పున బోనస్ పంపిణీ చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్ పంపిణీ దీపావళికి ఉంటుందన్నారు. లాభాల్లో కొంత మొత్తాన్ని భవిష్యత్ పెట్టుబడులకు కేటాయించిందని పేర్కొన్నారు. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాలు కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదన్నారు. వచ్చే ఐదేళ్లపాటు కేంద్రం వయబులిటీ గ్యాప్? ఫండ్ ఇవ్వాలన్నారు.

### అందరికీ బోనస్

సింగరేణి సంస్థ మొత్తంగా రూ.6,394 కోట్లు ఆర్జించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సంస్థ విస్తరణ ఖర్చులు, ఇతర ఖర్చులు పోనూ రూ.2,360 కోట్లు లాభంగా తేలిందని వివరించారు. రూ.2,360 కోట్ల లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు బోనస్‌గా అందిస్తున్నామని పేర్కొన్నారు. సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు అందిస్తున్నామని, ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610 అందుతుందని వివరించారు. సింగరేణి శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగులందరికీ బోనస్ పంపిణీ ఉంటుందన్నారు.

### వేలంలో పాల్గొనలేని పరిస్థితి

ఈ సందర్భంగా సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి ఆత్మవంటిదని భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి సంస్థను జాగ్రత్తగా నడుపుతున్న యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి అభినందనలు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ కలిసి గొప్ప నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. గత పదేళ్లు సింగరేణి సంస్థ కొత్త బ్లాక్‌లకు వేలంలో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సింగరేణి సంస్థను వేలానికి దూరంగా పెట్టడం వల్ల రెండు బ్లాక్‌లు కోల్పోయిందని గుర్తు చేశారు. ఆ రెండు బ్లాక్‌లు గత ప్రభుత్వ నేతల సన్నిహితుల చేతికి వెళ్లాయని చెప్పారు. సింగరేణి సంస్థను నష్టాల్లోకి నెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించిందని భట్టి ఆరోపించారు. కీలక ఖనిజాల మైనింగ్‌లోకి సింగరేణి సంస్థ వెళ్లేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు.

# సభలకు వచ్చే ప్రజలంతా ఓట్లు వేయరు

**రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్**

**టీ మీడియా ,సెప్టెంబర్ 22,చెన్నై :**



బహిరంగ సభలకు, సమావేశాలకు వచ్చే జనమంతా కచ్చితంగా ఓట్లు వేయరని ఎంఎన్ఎం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ అన్నారు. టీవీకే అధ్యక్షుడు విజయ్‌కు మాత్రమే కాదని, అందరికీ వర్తిస్తుందని తెలిపారు. తమిళనాడులోని చెన్నైలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం రాజకీయ నేతలే కాదు, సినిమాల్లో కూడా ఇలాంటి విమర్శలు ఎదురవుతాయని కమల్ హాసన్ అన్నారు. అప్పుడే అడుగుపెట్టిన వారిని కూడా విమర్శలు వదలవని పేర్కొన్నారు సెప్టెంబర్ 20న తిరువారూర్?లో జరిగిన ఓ సభలో విజయ్ మాట్లాడుతూ ఒక అనుమానం వ్యక్తం చేశారు. 'సభకు వచ్చే జనాలంతా ఓట్లేయరని అంతా అంటున్నారు. అది నిజమా?' అని అడిగారు. దానికి అక్కడున్న జనమంతా విజయ్ అని నినదించారు. పరోక్షంగా తాము విజయ్‌కు ఓటేస్తామని వారు చెప్పారు. అందుకు టీవీకే చీఫ్ కృతజ్ఞతలు

మిగతా 3లో..

# రాష్ట్రంలో సర్కార్ భూములెన్ని

- 5 రకాల ఫార్మాట్లలో వివరాల నమోదు

**టి మీడియా, సెప్టెంబర్ 22, హైదరాబాద్ బ్యూరో:**



గత పదేళ్లుగా రాష్ట్రంలో భూ కబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయి. నాలాలు, పార్కులు సైతం వదలడం లేదు. అధికారులకు సొమ్ము మూట జెప్పి, రిజిస్టర్? చేయించుకుంటున్న ఉదంతాలు బయటపడుతూనే ఉన్నాయి. ఉన్న స్థలాన్ని కొంచెం కొంచెం పెంచుకుంటూ చిన్నపాటి నిర్మాణాలు చేస్తున్నారు. నగరాల్లో, పట్టణాల్లో, గల్లీల్లో ఇంటి గేట్ల ముందు మెట్లను కట్టి వాకిళ్లు చేసి తర్వాత ఆ స్థలాన్ని ఇంట్లోకి చేర్చుకుంటున్నారు. దీంతో రోడ్ల స్థలం తగ్గుతుంది. అలాగే అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ప్లాట్లలాగే చేసి విక్రయిస్తున్నారు. ఇటీవల మేడ్చల్?-మల్కాజిగిరి జిల్లా గాజులరామారంలో వందల ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ప్లాట్లగా చేసి తక్కువ ధరకు విక్రయించారు. దీంతో ప్రభుత్వానికి వేల కోట్లల్లో నష్టం వాటిల్లింది. ఈ ఘటనపై ఫిర్యాదు అందిన హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాను కూల్చివేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్థలాలపై ఫోకస్? పెట్టింది. లెక్కలు తేల్చేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రభుత్వానికి చెందిన భూములు ఎంత ఉన్నాయి. ఎంత వరకు కబ్జాకు గురైందన్న విషయంపై దృష్టి సారించింది.

### మిగులు ఎంత ఉందో నమోదు

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వం భూముల వివరాలను రెవెన్యూ యంత్రాంగం వెలికి తీస్తోంది. ప్రభుత్వానికి చెందినవి ఎన్ని ఉన్నాయి. మిగులు ఎంత ఉందో నమోదు చేస్తోంది. పేదలకు పంపిణీ చేసిన భూములు ఉన్నాయా?, అన్యాక్రాంత మయ్యాయా అనే వివరాలనూ సిబ్బంది సేకరిస్తున్నారు.

### గ్రామస్థాయి నుంచి నిషేధిత జాబితా

రాష్ట్రంలో 2014 తరువాత నిషేధిత జాబితాను సవరించలేదు. భూదాన్, వక్ఫ్, దేవాదాయశాఖకు చెందిన భూముల్లో పెద్దఎత్తున ఆక్రమణలు చోటుచేసుకోవడం, నిబంధనలకు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్లు, పట్టాలు జారీ అయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. కోర్టులో పలు వ్యాజ్యాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామస్థాయి నుంచి నిషేధిత జాబితాను రెవెన్యూశాఖ నవీకరిస్తోంది. భారత స్టాంపులు, రిజిస్ట్రేషన్ల చట్టం-1908 ప్రకారం నిషేధిత జాబితా(సెక్షన్-22ఏ(1))ను అమలు చేయాల్సి ఉంటుంది. ఈ జాబితాలో ప్రభుత్వం చేర్చిన భూముల రిజిస్ట్రేషన్లు, యాజమాన్య హక్కుల మార్పిడిని సంబంధిత అధికారులు అమలు చేయడానికి వీలులేదు. ప్రధానంగా ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తుల పరిరక్షణకు ఈ జాబితా కీలకం.

### నమోదుకు కలెక్టర్ల ఆదేశాలు

రెవెన్యూశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు నిషేధిత జాబితాలను నవీకరించాలని తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. సర్వే నంబరు, సబ్ డివిజన్, పట్టణం/మండలం, ఇంటి నంబరు, భూమి యజమాని/భూమి పొందినవారు, విస్తీర్ణం, ఏ పద్ధతిన భూమి సంక్రమించింది అనే వివరాలను ఐదు ఫార్మాట్లలో 22ఏ(1)లోని ఏ నుంచి సీ సబ్-సెక్షన్లలోని నిబంధనలను అనుసరించి అధికారులు వివరాలను నమోదు చేసేందుకు సేకరిస్తున్నారు. 1. ప్రభుత్వం పంపిణీ చేసిన ఎసైన్డ్ భూములు, షెడ్యూల్ ప్రాంతాల్లోని భూములు, వాటిలో ఉన్న యజమానుల వివరాలు 2. ప్రైవేటు వ్యక్తులకు బదిలీ చేసినవి, వాటికి సంబంధించిన గెజిట్లు 3. వక్ఫ్, దేవాదాయశాఖ, భూదాన్‌భూములు 4. సీలింగ్ భూముల వివరాలు 5. భూసేకరణ ద్వారా ప్రభుత్వ ఖాతాలో చేరిన భూముల వివరాలు, వాటి నోటిఫికేషన్లు.





# ఎయిర్‌ఇండియా ప్రమాదం

- పైలట్ల పనితీరులో లోపంనడం దురదృష్టకరం
- ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు

**టీ మీడియా ,సెప్టెంబర్ 22,ఢిల్లీ బ్యూరో:**

అహ్మదాబాద్ ఎయిర్?ఇండియా విమాన ప్రమాదంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఘటనపై దర్యాప్తు పూర్తి కాకముందే, పైలట్ ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ చేశారేమో అన్నట్లుగా ప్రాథమిక నివేదిక ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు పేర్కొనడాన్ని తప్పుబట్టింది. ఇది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. దీనిపై సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సూర్యకాంత్, ఎన్? కోటీశ్వర్? సింగ్?తో కూడిన ధర్మాసనం

మిగతా 3లో..

# ప్రణాళికబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధి

- మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన రోడ్ల విస్తరణ

**టీ మీడియా ,సెప్టెంబర్ 22,ఖమ్మం:**

ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగరం అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, సోమవారం సాయంత్రం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 12వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు 49.80 లక్షలతో నిర్మించనున్న పెట్ పార్క్ ను, 89 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు విస్తరణ, కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని, మనం ప్రస్తుతం చేసే అభివృద్ధి పనులు పది కాలాల పాటు ఉండే విధంగా చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగర ప్రజల ఆరోగ్యం బాగా ఉండాలంటే ఖాళీ స్థలాలలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త వేయకుండా చూడాలని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మన ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా కాలనీనీ క్లీన్ గా పెట్టుకోవాలని అన్నారు. రాజకీయ అవసరాల కోసం పాలన జరగవద్దని అన్నారు. పేదలకు ప్రణాళిక ప్రకారం ఇంటి స్థలాలు కేటాయించి కాలనీలు కట్టాలని అంతే తప్ప ఎక్కడంటే అక్కడ భూ ఆక్రమణలు చేయకుండా మొదటి దశలోనే నిరోధించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రోడ్లపై ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని, దేవుడు ప్రజలకు ఇబ్బందులు కలిగించాలని చూడరని అన్నారు. ప్రజలు ఒప్పుకోవడంతో చెరువు బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ చేస్తున్నామని అన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన రోడ్ల విస్తరణ మార్కింగ్ చేయాలని, ప్రజలు ఒప్పుకుంటే వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. రాబోయే కొద్ది రోజులలో ఖమ్మం నగరం ట్రాఫిక్ ఫ్రీ అవుతుందని, గతంలో వేసిన బైపాస్ రోడ్డు నేడు సరిపోవడం లేదని, ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో మంచి శాంతి భద్రతలు ఉన్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు అందరూ సంతోషంగా, ఆహ్లాదంగా గడిపేలా ఖమ్మం నగరం అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూలి మంత్రివర్యుల నాయకత్వంలో ఖమ్మం నగరం నలువైపుల అభివృద్ధి చెందుతుందని అన్నారు. 250 కోట్లతో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, 39 కోట్లతో ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి, 155 కోట్లతో మార్కెట్ యార్డ్ నిర్మాణం, విలీన గ్రామాల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ అంతర్గత రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులు జరుగు తున్నాయని అన్నారు.



ఖమ్మం నగరంలో మట్టి రోడ్డు లేకుండా సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని, మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త బయట వేయవద్దని, రోడ్లను ఆక్రమిస్తూ ర్యాంప్ నిర్మాణం చేయవద్దని అన్నారు. మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,లి కోటి 40 లక్షలతో 12వ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. హైదరాబాద్ నుండి ప్రేరణ తీసుకొని పెంపుడు జంతువుల కోసం ప్రత్యేక పార్కు ఖమ్మం నగరంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నగరంలోని అన్ని డివిజన్ లలో మంత్రి వర్యుల సూచనల ప్రకారం అంతర్గత రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు, ప్రధాన రోడ్ల విస్తరణ జరుగుతున్నాయని అన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో పారిశుధ్యం, గ్రీనరీ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, దీనికి ప్రజల నుంచి సంపూర్ణ సహకారం అందాలని మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 12వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వర రావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అటవీ శాఖ కీలక నిర్ణయం

- అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో షూటింగులకు అనుమతి

**టి మీడియా, సెప్టెంబర్ 22, హైదరాబాద్ బ్యూరో :**

ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతినిధులతో అటవీ శాఖ అధికారుల చర్చలు – హైదరాబాద్‌కు చుట్టుపక్కల అందమైన అర్బన్ ఫారెస్ట్ పార్కులు, నేషనల్ పార్కులు – మంచి ఆదాయం కూడా వస్తుందని అంచనాపలు సినిమాల్లో దట్టమైన అడవులుగా కనిపించిన కొన్ని సీన్లు నర్సాపూర్ అటవీ ప్రాంతంలో చిత్రీకరించినవే. కొంతకాలంగా వికారాబాద్ జిల్లా అడవుల్లోనూ షఊటింగ్‌లు జరిగాయి. ఇవి హైదరాబాద్‌కు సుమారుగా 50 నుంచి 80 కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. అంతకంటే తక్కువ దూరంలోనే హైదరాబాద్‌కు చుట్టుపక్కల (ఔట్స్?కర్ట్స్?) అనేక అర్బన్ ఫారెస్ట్ పార్కులు, జాతీయ పార్కులు ఉన్నాయి. వీటిలోనూ సినిమా షఊటింగ్‌లకు పర్మిషన్? ఇవ్వాలని తెలంగాణ అటవీ శాఖ నిర్ణయం తీసుకుంది.



**రకరకాల ఆకర్షణలు ఉన్నాయి**

ఈ మేరకు ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎఫ్‌డీసీ) ప్రతినిధులతో అటవీ శాఖ అధికారులు పలు రకాల చర్చలు జరుపుతున్నారు. హైదరాబాద్?లోని నారపల్లి నందనవనంలో జింకల ఎన్‌క్లోజర్‌తో పాటు దట్టమైన అడవి, పిల్లల ఆటస్థలం, చెట్ల కొమ్మల మధ్యలోంచి నడకదారి వంటి రకరకాల ఆకర్షణలున్నాయి. కండ్లకోయ ఆక్సిజన్ పార్కు 50 వేలకు పైగా చెట్లతో దట్టమైన అటవీ ప్రాంతాన్ని తలపిస్తుంది. ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకుని మాసిద్‌గడ్డ అర్బన్ పార్కులో వందల ఎకరాల పచ్చదనం, సాహస క్రీడలు చేయడానికి అన్ని ఏర్పాట్లున్నాయి. చిలుకూరులో ఫారెస్ట్ ట్రెక్‌పార్కు, బీఎన్ రెడ్డి నగర్‌లో ఆరోగ్యసంజీవని వనం ఉన్నాయి.

**సినిమా షూటింగ్?కు అనుమతిచ్చేలా**

వీటిని సినిమా షఊటింగ్‌లకు ప్రమోట్ చేసే ఆలోచనతో ముందుకు వెళుతున్నట్లు అటవీ శాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. వనస్థలిపురం దగ్గరలోని మహావీర్ హరిణ వనస్థలి పార్క్, చిలుకూరులో మృగవని జాతీయ వనాలను సినిమా షఊటింగ్‌లకు అనుమతించేలా ప్రణాళికల్ని అటవీ శాఖ సిద్ధం చేసింది. తద్వారా మంచి ఆదాయం కూడా వస్తుందని భావిస్తున్నారు. ఆయా అర్బన్ ఫారెస్ట్ పార్కులు, జాతీయ వనాల ఫొటోలు, వీడియోలను చలనచిత్ర అభివృద్ధి కార్పొరేషన్? ప్రతినిధులకు చూపించినట్లు తెలిసింది. ప్రత్యక్ష పరిశీలన తర్వాత చిత్రసీమవర్గాలు ఓ నిర్ణయానికి వస్తాయని షఊటింగ్‌లకు లొకేషన్లను చూసే నిపుణులు ఆయా అర్బన్ ఫారెస్ట్ పార్కులకు రానున్నారని అటవీ శాఖ అధికార వర్గాల సమాచారం.

**ఒకే విండో ద్వారా అన్ని రకాల అనుమతులు**

తెలంగాణ రాష్ట్రంలో సినీ రంగాభివృద్ధికి కావాల్సిన అనుమతులన్నీ ఒకే విండో ద్వారా అందించేందుకు తెలంగాణ సర్కారు ఫిలిమ్స్ ఇన్ తెలంగాణ పేరుతో ఓ ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందిస్తోంది. తెలంగాణలో సినిమా చిత్రీకరణలకు, థియేటర్ల నిర్వహణకు పొందాల్సిన అన్ని పర్మిషన్లను ఈ వెబ్‌సైట్‌తో ఒకే విండో ద్వారా పొందేందుకు ప్రభుత్వం వీలు కల్పించనుందని అధికారులు తెలిపారు. ఈ సులభతర అనుమతులపై రూపొందిస్తున్న వెబ్‌సైట్‌పై సంబంధిత శాఖలు, ఫిల్మ్ ఇండస్ట్రీ ప్రతినిధులతో హైదరాబాద్‌లో ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించారు.

**సలహాలు, సూచనలు ఇవ్వండి**

ఫిలిమ్స్ ఇన్ తెలంగాణ వెబ్‌సైట్ రూపకల్పనకు సంబంధించి చిత్ర పరిశ్రమ ప్రతినిధులతో పాటు వివిధ శాఖల అధికారులు తగు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా ఎఫ్?డీసీ ఛైర్మన్? దిల్?రాజు కోరారు. వెబ్‌సైట్‌ను పూర్తి స్థాయిలో రూపొందించాక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో దాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉందని రేవంత్? రెడ్డి పలు సమావేశాల్లో చెప్పిన సంగతి తెలిసిందే. దాని ప్రకారమే గద్దర్? పేరిట అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం కూడా నిర్వహించారు.

## ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

- ర్యాగింగ్ వల్లే చనిపోయాడా..?

**టి మీడియా,సెప్టెంబర్ 22 మేడ్చల్ :**



మేడిపల్లి పరిధిలోని నారపల్లిలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్యచేసుకున్నారు. అతని బలవన్మరణానికి ర్యాగింగే కారణమని స్నేహితులు ఆరోపిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరుకు చెందిన జాదవ్ సాయితేజ (19) నారపల్లిలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతున్నారు. అక్కడే ఓ హాస్టల్ ఉంటున్నాడు. ఇటీవల అతనికి సీనియర్ విద్యార్థులతో గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన సాయితేజ హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు.అయితే ర్యాగింగ్ వల్లే సాయితేజ చనిపోయాడని అతని స్నేహితులు ఆరోపిస్తున్నారు. ఇటీవల సీనియర్లు అతడిని మద్యం తాగమని ఒత్తిడి చేసి, బార్‌కు తీసుకెళ్లారని చెప్పారు. అక్కడ వచ్చిన రూ.10 వేల బిల్లును కట్టాలని మరింత ఒత్తిడి చేశారు. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్న సాయితేజ ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ర్యాగింగ్ వల్లే చనిపోయాడా లేదా మరేదైనా కారణం ఉందా అనే కోణంలో ఆరాతీస్తున్నారు.

# సైబర్ వారియర్స్‌తో సిపి సమావేశం

- నేరాలపై అవగాహన కల్పించాలి

**టీ మీడియా,సెప్టెంబర్ 22,రామగుండం ప్రతినిధి:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో, సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్స్ తో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సైబర్ వారియర్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగింది. టీజీసిఎస్బి హైదరాబాద్ వారు పంపించిన టీ షర్ట్ లను సైబర్ వారియర్స్ కి అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... సైబర్ వారియర్స్ గా పని చేస్తున్నటువంటి వారి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న క్రమంలో ప్రజలకు సైబర్ క్రైమ్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని మీమీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించాలి చైతన్య పరచాలని సూచించారు. సైబర్ వారియర్స్ కి అప్పగించిన బాధ్యత ని సక్రమంగా నిర్వహిస్తూ విధులలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా ఇన్వెస్టిగేషన్ నిర్వహించి సైబర్ బాధితులకి న్యాయం చేసే విధంగా కృషి చేయాలనీ సీపీ గారు సూచించారు. రామగుండము కమిషనరేట్ పరిధి లో ఇటీవల ఈ నెల13తేదీ న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మొత్తం 134 సైబర్ కేసులలో 41,81,824/- రూపాయలు బాధితులకు డబ్బులు వారి సంబంధిత అకౌంట్ లకు రిఫండ్ కావడం జరిగింది. లోక్ అదాలత్ సంబంధించి అధిక కేసులు రిఫండ్ అయ్యేలా కృషి చేసిన ఉత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు సైబర్ వారియర్ పోలీస్ కానిస్టేబుల్ లకు ప్రశంసా పత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ సమావేశం లో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్, సీసీపీఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, సీసీ హరీష్, సైబర్ వారియర్స్, ఇతర పోలీస్ సిబ్బంది హాజరు అయ్యారు.



# స్థానిక సంస్థల రిజర్వేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలి...

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రిజర్వేషన్ల ఖరారు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**టీ మీడియా,సెప్టెంబర్ 22, పెద్దపల్లి :**



గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, రిజర్వేషన్ల ఖరారు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జల్దీ అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... పంచాయతీరాజ్ శాఖ స్థానిక సంస్థల ఎన్నికల ప్రణాళికను విడుదల చేసిందని, దీని ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి, పంచాయతీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వే ప్రాతిపదికన బీసి లకు 42 శాతం, ఎస్సి, ఎస్టీ లకు 2011జనాభా లెక్కల మేరకు, 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందని అన్నారు. షెడ్యూల్డ్ ఏరియాలో ఎంపీటీసీ, వార్డు సభ్యుల రిజర్వేషన్ ఎస్టీ జనాభా దామాషా లో 50 శాతం తగ్గకుండా ఖరారు చేస్తారని, 100 శాతం ఎస్టి గ్రామ పంచాయతీలో సర్పంచులు, వార్డు సభ్యుల పదవులన్నీ వారికే రిజర్వ్ చేస్తారని తెలిపారు. జడ్పిటిసి, ఎంపీపీ అధ్యక్ష స్థానాలకు రిజర్వేషన్ కలెక్టర్ స్థాయిలో, ఎంపీటీసీ సర్పంచ్ పదవులకు ఆర్డిఓ, వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవో ఖరారు చేయాలని అన్నారు. గత ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు కేటాయించిన సీట్లను మినహాయించి, మిగిలిన వాటిలో ఆయా వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరీలలో 50% సీట్లు మహిళలకు కేటాయిస్తారని, గత ఎన్నికల్లో మహిళలకు కేటాయించి సీట్లను మినహాయించి మిగిలిన వాటికి లాటరీ పద్ధతిన రిజర్వేషన్లు ఖరారు చేస్తారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కేటాయించిన తర్వాత మిగిలిన సీట్లను జనరల్ గా గుర్తిస్తారని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బ్రహ్మయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ నియామకాల్లో సమూల ప్రక్షాళన

- ఉద్యోగాల భర్తీకి కామన్ నోటిఫికేషన్

**టి మీడియా, సెప్టెంబర్ 22, హైదరాబాద్ బ్యూరో:**

విద్యుత్ శాఖలోని నియామకాల్లో సంస్కరణలు తెచ్చేందుకు రాష్ట్ర సర్కారు కసరత్తు చేస్తోంది. ఉద్యోగాలను భర్తీ చేయడానికి నూతన విధానాన్ని రూపొందించాలని ఇప్పటికే మొత్తం 4 విద్యుత్ సంస్థల (జెన్‌కో, ట్రాన్స్‌కో,రెండుడిస్కంలుటీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్) యాజమాన్యాలను ఆదేశించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో సంబంధం లేకుండా ఈ సంస్థలు వేర్వేరుగా ప్రకటనలు జారీచేసి సొంతంగా ఉద్యోగాలను భర్తీ చేసుకునే విధానం ప్రస్తుతం కొనసాగుతోంది. దీనివల్ల పలు సమస్యలు వస్తుండటంతో 4 సంస్థల ఉద్యోగాలకు కామన్(ఒకే) నోటిఫికేషన్ ఇవ్వాలని భావిస్తున్నారు.




**ఖాళీలు మిగలకుండా**

వేర్వేరు నియామక పరీక్షలు నిర్వహించడం వల్ల అభ్యర్థులు అన్ని పరీక్షలకు దరఖాస్తు చేసి రాస్తున్నారు. కొందరికి రెండు, మూడు సంస్థల్లో ఏక కాలంలో ఉద్యోగాలు వస్తుండగా ఏదో ఒక్కదానిలో చేరుతున్నారు. దీంతో మిగతా ఉద్యోగాలు ఖాళీగా మిగులుతున్నాయి. ఇకపై ఒకటే నోటిఫికేషన్ జారీచేసి 4 విద్యుత్? సంస్థల పరీక్షలను ఒకే సమయంలో నిర్వహించాలనే ప్రతిపాదనను విద్యుత్? శాఖ, రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది.

**భారీగా పోస్టులు**

ప్రస్తుతం 4విద్యుత్ సంస్థల్లో934 ఖాళీలున్నాయి. ఉత్తరతెలంగాణ డిస్కం(టీజీఎన్పీడీసీఎల్)లో 394, జెన్‌కోలో 283, దక్షిణ తెలంగాణ డిస్కం(టీజీఎస్పీడీసీఎల్)లో 135, ట్రాన్స్‌కోలో 122 పోస్టులు ఉన్నాయి. ఇవేకాకుండా యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్ర (వైటీపీఎస్) నిర్మాణం చివరిదశకు వస్తుండటం, రామగుండంలో థర్మల్, ఇతర ప్రాంతాల్లో సౌర విద్యుత్కేంద్రాల నిర్మాణ ప్రతిపాదనలు ఉండటంతో భారీగా కొత్తగా ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంటుంది. గతంలో ఇచ్చిన పదోన్నతులను సవరించి అందరికీ సమన్యాయం చేయాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను విద్యుత్ సంస్థల యాజమాన్యాలు అమలు చేస్తే కింది స్థాయిలో మరిన్ని పోస్టులు ఖాళీ అవుతాయని విద్యుత్ బీసీ, ఓసీ ఉద్యోగుల ఐకాస ఛైర్మన్ కోడెపాకకుమారస్వామిపేర్కొన్నారు. అన్నీ స్థాయిల కలిపితే మొత్తంగా రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల పరిధిలో దాదాపు 3 వేల పైగా పోస్టులు ఉన్నట్లు అధికారుల అంచనా. విద్యుత్తు శాఖను ఉద్యోగ ఖాళీలు తీవ్రంగా వేధిస్తున్నాయి. కొన్నేళ్లుగా కిందిస్థాయి సిబ్బంది నియామకాలను చేపట్టడంలేదు. దీంతో నిర్వహణాపరమైన ఇబ్బందులు వస్తున్నాయి. ప్రధానంగా వర్షాకాలంలోనైతే మరిన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. సరిపడా సిబ్బంది లేకపోవడంతో అధికారులు ఉన్నవారితోనే సర్దుబాటు చేస్తున్నారు. ముగ్గురు చేసే పనిని ఒక్కరే నిర్వహిస్తుండటంతో వినియోగదారులకు అందించే విద్యుత్? సేవలపై ప్రభావం పడుతోంది.

**వేల సంఖ్యలో జూనియర్? లెన్?మెన్ పోస్టులు**

లైన్‌మెన్ పోస్టులను సర్వీసుల ఆధారంగా భర్తీ చేస్తారు. 1500 సర్వీసులకు ఒక లైన్‌మాన్ పోస్టు తప్పనిసరిగా ఉండాలి. వ్యవసాయ, గృహ అవసరాల విద్యుత్తు కనెక్షన్లకు అనుగుణంగా రాష్ట్రంలో లైన్‌మెన్లు లేరు. ఉన్నవారు రెండు, మూడు గ్రామాల బాధ్యతలను అదనంగా చూస్తున్నారు. ఒక్కరే అన్నీ చూసుకోవడం వీలుకావడం లేదు. వ్యవసాయ బావుల వద్ద సమస్యలు వస్తే విద్యుత్తు సిబ్బంది రావడం ఆలస్యం అవుతోంది. దీంతో వారు వచ్చే లోపు రైతులే వాటిని సరిచేసుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు ప్రమాదాలబారిన సైతం పడుతున్నారు. లైన్‌మెన్లకు సహాయంగా ఉండాల్సిన జూనియర్ లైన్‌మెన్(జేఎల్ఎం) పోస్టులు కూడా దాదాపు వేలల్లో ఖాళీగా ఉన్నాయి.



## చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ నాయకులు


**టీ మీడియా,సెప్టెంబరు 22, పెబ్బేరు:**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డ్ లో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు (వెంకటాచల )పెద్ద సింగోటం కు 60000 వేల చెక్కును అందించడం జరిగింది ఇట్టి లబ్దిదారులు గౌరవ శాసనసభ్యులు మేఘారెడ్డి గారికి ఎలక్షన్స్ సమయంలో చేపిన మాట ప్రకారంగా పేద ఇంటి పెద్ద కొడుకులా ఆపద సమయంలో అండగా ఉంటున్నాడని ఇట్టి లబ్దిదారులు సంతోషాన్ని వ్యక్త పరచడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ 12.వ వార్డ్ ఇన్చార్జిగా బురమోని రాములుయాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు నరసింహ తదితరులు ఈ కార్యక్రమలో పాల్గొనడం జరిగింది.

## పేద లకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్

**టీ మీడియా సెప్టెంబర్ 22 వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణం అప్పాయిపల్లి శివారు నందు సర్వే నం. 143లో గతంలో పేదలకు కేటాయించిన పట్టా సర్టిఫికెట్ల పై తగిన చర్యలు తీసుకొని, ఇప్పటికే పట్టా పొందిన వారికి నివాస స్థలాలను కేటాయించవలసిన అవసరం ఉందని ఈరోజు వనపర్తి %×ణఉజ% ప్రజావాణి సమావేశంలో అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు:రాష్ట్ర కార్యదర్శి: జి.టి. శ్యామ్,జిల్లా అధ్యక్షులు: సి. విశ్వం బాబు,జిల్లా జనరల్ సెక్రటరీ: గొర్ల శైలన్ కుమార్,జిల్లా ప్రచార కార్యదర్శి: గంధం శివకుమార్తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు ఊరెళ్తున్నారా.. జరభద్రం

**టీ మీడియా ,సెప్టెంబర్ 22, ఆత్మకూరు:**



దసరా పండుగ సందర్భంగా కొత్తవారి కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలని. కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలి. దసరా పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు పోలీసులు అన్ని చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రివేళల్లో వీధుల్లో ముమ్మరంగా గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. దసరా పండగ కి ఊరెళ్లే వారికి ఆత్మకూర్ పోలీసుల సూచనలు పాటించాలని, ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం, లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి. ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకొని, వాచ్ మెన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని సిసి కెమెరాలను ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్‌స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపైడయల్ 100 కి లేదా ఆత్మకూరు ఎస్సై ఫోన్ నెంబర్ 8712670631 కు గాని సమాచారం ఇవ్వాలి. ప్రజలు పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించవచ్చని సంతోషకరమైన పండుగనుముందస్తూ జాగ్రతలతో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా వాహన ప్రయాణాలు చేస్తారు. కాబట్టి జాగ్రతలు పాటించాలని మరియు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రతగా వాహనాలను నడుపుతూ ప్రశాంతంగా, క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకొని సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆత్మకూరు ఎస్సై నరేందర్ తెలిపారు.

# ముగిసిన సేపక్ తక్రా క్రీడా పోటీలు

- బహుమతులు ప్రధానం చేసిన డిఎస్పి

**టీ మీడియా సెప్టెంబర్ 22 వనపర్తి బ్యూరో :**




వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఈనెల 21 న ప్రారంభమైన 11వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సెపక్ తక్రా క్రీడా పోటీలు సోమవారం తో ముగిశాయి. రెండు రోజులపాటు ఇంటర్ డిస్టిక్ టోర్నమెంట్ పోటీలకు తెలంగాణలోని గతంలో ఉన్న ఉమ్మడి పది జిల్లాల నుంచి పురుషుల విభాగం నుంచి పది జట్లు బాలికల విభాగం నుంచి 10 జట్లు ఈ పోటీలో పాల్గొన్నట్లు సెపక్తక్రా క్రీడా పోటీల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నిర్వాహకులు బండారు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సెపక్ తక్రా పురుషుల విభాగంలో హైదరాబాద్ జట్టు రన్నర్ గా నిలువగా విన్నర్ గా ఆదిలాబాద్ క్రీడాకారులు తమ ప్రతిభను కనపర్చినట్లు నిర్వాహకులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అదేవిధంగా బాలికల విభాగంలో రన్నర్ గా నిజామాబాద్ బాలికలు మొదటి స్థానం సాధించగా విన్నర్ గా హైదరాబాద్ బాలికల జట్టు నిలిచిందని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో రన్నర్ విన్నర్ గా గెలుపొందిన పురుషులు, బాలికల జట్టు కెప్టెన్ లతోపాటు క్రీడాకారులకు ప్రధమ ధృతీయ బహుమతులను వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు , సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సెపక్తక్రా క్రీడా పోటీల నిర్వాహకులు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా పోటీలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు తో పాటు సిఐ కృష్ణ, జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి సుధీర్ రెడ్డి, నరేందర్ రెడ్డి ,రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నారాయణరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాహుల్, వెంకట్రాం రెడ్డి, దొంత అశోక్ శెట్టి, తో పాటు క్రీడాకారులు ప్రేక్షకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## విద్యార్థికి ఆర్థిక సాయం చేసిన రావుల...

- భవిష్యత్తులో అండగా ఉంటా అని హామీ

**టీ మీడియా సెప్టెంబర్ 22 వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన రాజు గౌడ్ కుమారుడు ఆనంద్ కుమార్ గౌడ్ ఎంబిబి ఎస్ లో గవర్నమెంట్ సీట్ సాధించడం పట్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ పార్లమెంట్ సభ్యులురావుల చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థిని తల్లితండ్రులను అభినందించారు. హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డిని తల్లితండ్రులు మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థిని శాలువా కప్పి అభినందించిన మాజీ ఎమ్మెల్యే 25 వేలు ఆర్థిక సాయం చేసి ప్రోత్సహించారు. భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఉన్నత చదువులు చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆనంద్ కు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే రావుల వెంట కానాయ పల్లి మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్ ఉన్నారు.

## ఆర్గానిక్ పంటలతో ఆరోగ్యమైన జీవితం

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా సెప్టెంబర్ 22 వనపర్తి బ్యూరో :**



గద్వాల్ పట్టణ కేంద్రంలో బ్రహ్మకుమారీస్ ఆశ్రమం లో మంజుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆర్గానిక్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ పూర్వకాలం మనుషులు జంతువుల పచ్చి మాంసం తింటూ బ్రతికే వాళ్ళు కొంతకాలం తర్వాత మాంసాన్ని కాల్చి తినడం కొంతకాలం తర్వాత వండి తినడం నేర్చుకున్నారు అని అన్నారు. పూర్వం వ్యవసాయం చేస్తే రైతుల ఇంటిదగ్గర ఆవులు, ఎద్దులు, గేదెలు అధికంగా ఉండడంతో వాటి పేడను వ్యవసాయం పొలంలో చల్లి ఆర్గానిక్ వ్యవసాయం చేసే వారని అన్నారు. నేటి కాలంలో రైతుల ఇంటిదగ్గర ఆవులు, ఎద్దులు ,గేదెలు కనిపించకుండా తగ్గాయి కాబట్టి జంతువుల పేడ లేకపోవడంతో రసాయనాలు వాడి పంటలు పండిస్తున్నారు అని అన్నారు. ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ ఆ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సహకారంతో ఆవుల పేడ ప్రభుత్వమే కొని ఆ రాష్ట్ర రైతులకు సబ్సిడీ కి అందించి ఆర్గానిక్ వ్యవసాయనికి సహకరించేది అని అన్నారు. కాంగ్రెస్ ఎల్లప్పుడు రైతు పక్షపాతిగా పనిచేసేందని, రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ, వ్యవసాయ పనిముట్ల పై సబ్సిడీలు ఇచ్చి ఆదుకున్నదని అన్నారు. ఆర్గానిక్ వ్యవసాయం చేయడానికి రైతులు మొగ్గు చూపి వ్యవసాయం చేస్తేరోగాలు తగ్గి, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.. సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ రెడ్డి, అయ్యప్ రెడ్డి, అరుంధతి, వనపర్తి మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, గద్వాల్ జిల్లా వెంకటేష్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నెలకు రూ.10 కోట్ల మత్తు మందు స్వాధీనం

- శిక్షలు పడటంలో ఆలస్యం
- విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ప్రధాన నిందితులు

**టీ మీడియా ,సెప్టెంబర్ 22, హైదరాబాద్ బ్యూరో:**

యువత సరదాలు, పార్టీల పేరుతో ముందుగా మద్యానికి అలవాటు పడుతున్నారు. ఆపై మరింత కిక్ కోసం, తెలిసో తెలీకో మత్తుమందులకు అలవాటు పడుతున్నారు. ఇది యువత పాలిట శాపంగా మారుతోంది. డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్న యువత కెరీర్ నాశనం అవుతోంది. ఆ తరువాత డ్రగ్స్ దందాకు తెరలేపుతున్నారు. ముంబయి, గోవా, బెంగళూరు అడ్డాలుగా రాష్ట్రానికి భారీగా డ్రగ్స్ సరఫరా అవుతున్నాయి. తెలంగాణలో ఈ మత్తు మహమ్మారి అధికమవుతున్న నేపథ్యంలో దానిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 'ఈగల్' విభాగాన్ని ప్రారంభించింది.

**పరారీలో నిందితులు**

అయితే అన్ని కేసుల్లో మొత్తం నిందితులు పట్టుబడకపోవడంతో విచారణలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. పరారీలో ఉన్న నిందితులు విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు తప్పించుకుని పారిపోతున్నారు. నిందితులు ఇతర దేశాలు, రాష్ట్రాల్లో ఉండటంతో వారి ఆచూకీ గుర్తించడం కష్టమవుతోంది. విదేశాల్లో ఉన్న నిందితుల సంగతి పక్కన పెడితే, నెలల తరబడి ఇక్కడున్న నిందితుల్ని వెతికినా వారు చిక్కకపోవడంతో ఈగల్ సాగిస్తున్న పోరాటానికి పెద్ద




అవరోధంగా మారింది. 2023లో నమోదైన కేసులకు సంబంధించి ఇంకా 1131 మంది నిందితులు ఇంకా పరారీలోనే ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**విద్యార్థుల్లోనూ విస్తరిస్తున్న మహమ్మారి**

తెలంగాణలో మత్తుమందుల వాడకం విచ్చలవిడిగా పెరిగిపోతోంది. రాష్ట్రంలో గంజాయి ముఠాలు సృష్టిస్తున్న అలజడి అంతా ఇంతా కాదు. ఇంజినీరింగ్, వైద్య కళాశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఈ మహమ్మారి విస్తరించింది. ఒక్క ఈగల్ విభాగమే నెలకు సగటున రూ.10 కోట్ల విలువైన మత్తు మందులను స్వాధీనం చేసుకుంటోంది. హెరాయిన్, కొకైన్ మాత్రమే కాదు, హైడ్రోపోనిక్స్ గంజాయి కూడా విదేశాల నుంచి దిగుమతి అవుతోంది. ఇటీవల శంషాబాద్ విమానాశ్రయంలో డైరెక్టరేట్? ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్?ఐ) అధికారులు ఏకంగా రూ.12 కోట్ల విలువైన హైడ్రోపోనిక్స్ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ పేరుతో మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈగల్ కృషిని కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ కూడా అభినందించింది.

**3412 మంది నిందితుల అరెస్టు**

మాదక ద్రవ్యాల నియంత్రణకు ఈగల్ ఇంతటి పోరాటం చేస్తున్నప్పటికీ రాష్ట్రంలో వాటి రవాణా ఆగడం లేదు. రాష్ట్రంలో నిత్యం ఏదో ఒక చోట మత్తు పదార్థాల ఆనవాళ్లు కనిపిస్తునే ఉన్నాయి. ఈ సంవత్సరం మొదటి 7 నెలల్లో నమోదైన కేసులకు సంబంధించి మొత్తం 3412 మంది నిందితులు అరెస్టు అయ్యారు. కాగా 1876 మంది ఇంకా పరారీలో ఉన్నారు.

**న్యాయవిచారణకు ఇబ్బందులు**

దైనా కేసులో కీలక నిందితులు పట్టుబడకపోతే దర్యాప్తు పూర్తిచేస్తారు. ఆపై అభియోగపత్రాలు దాఖలు చేసి, న్యాయవిచారణ పూర్తి చేయడానికి అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దాంతో కేసులు కొలిక్కి రావడంలేదు. ఈ కేసుల్లో నిందితులుగా పట్టుబడిన వారికి శిక్షలు పడటంలోనూ ఆలస్యమవుతోంది. వాస్తవానికి మాదకద్రవ్యాల కేసుల్లో శిక్షలు తీవ్రంగా ఉంటాయి. శిక్షలు పడ్డప్పుడే నేరస్థుల్లో భయం ఉంటుంది. మరోసారి ఆ నేరం చేయడానికి భయపడతారు. దీన్ని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్న అధికారులు ఇతర రాష్ట్రాలతో మరింత సమన్వయంతో పనిచేయాలని భావిస్తున్నారు.

# సభలకు వచ్చే ప్రజలంతా ఓట్లు వేయరు

(మొదటిపేజీ తరువాయి..)

తెలియజేశారు.అయితే వచ్చే ఏడాదిలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తమిళిగ వెట్రి కళగం పేరుతో రాజకీయ పార్టీని విజయ్ ఏర్పాటు చేశారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల మదురైలో జరిగిన సమావేశంలో విజయ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీవీకే, డీఎంకే మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో బీజేపీ అడుగుపెట్టలేదని విమర్శించారు. కాగా అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్న విజయ్, ప్రజలకు చేరువయ్యేందుకు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తూ, ఓటర్లను కలుస్తున్నారు. తద్వారా తమ పార్టీకి ప్రజల నుంచి బలమైన మద్దతు పొందడానికి ప్రయత్నించనున్నారు.ఇక కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీని 2018లో పెట్టారు. ఆ తర్వాత 2021లో జరిగిన తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో ఎన్ఎన్ఎం ఘోరంగా విఫలమైంది. ఏకంగా పార్టీ అధినేత కమల్ హాసన్?కు ఓటమి తప్పలేదు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల వల్ల కమల్ హాసన్ ఇండియా కూటమిలో భాగమయ్యారు. అవకాశం కుదిరినప్పుడల్లా ఎన్డీఏ సర్కార్ విమర్శలు గుప్పించారు. ఆ తర్వాత గతేడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి ఎన్ఎన్ఎం మద్దతు ప్రకటించింది. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్ సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం క్యాంపెయిన్ చేసింది. 2024 సార్వత్రిక పోరు సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు రాజ్యసభ స్థానం దక్కింది. దీంతో కమల్ హాసన్ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవలే ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ ఎంపీగా కమల్ ప్రమాణ స్వీకారం చేశారు.

# అభివృద్ధి వదిలేయడం కాంగ్రెస్ అలవాటు

(మొదటిపేజీ తరువాయి..)

సులభతరం అయ్యింది. అంతేకాదు రైతులు తమ ఉత్పత్తులను పెద్ద మార్కెట్లకు తరలించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది" అని ప్రధాని మోదీ అన్నారు.

**కాంగ్రెస్ అందుకే పట్టించుకోలేదు**

అరుణాచల్?ప్రదేశ్?లో కాంగ్రెస్?కు కేవలం 2 లోక్?సభ స్థానాలు మాత్రమే ఉన్నాయి. అందుకే ఈ ప్రాంతాన్ని కాంగ్రెస్ పట్టించుకోలేదని మోదీ ఆరోపించారు. "2014లో మేము అధికారంలోకి వచ్చాక, దేశాన్ని కాంగ్రెస్? మనస్తత్వం నుంచి విముక్తి చేయాలని నేను సంకల్పించాను. ఏ రాష్ట్రంలోనైనా సరే ఓట్లు లేదా సీట్ల సంఖ్య అనేది మా ప్రభుత్వానికి ముఖ్యంకాదు. దేశంగా మాకు ఫస్ట్?. మా ఏకైక మంత్రం 'నాగరిక్? దేవో భవ' (పౌరుడే మాకు దేవుడు)" అని మోదీ అన్నారు.ప్రధాని మోదీ సోమవారం అరుణాచల్?ప్రదేశ్?లోని షి యోమీ జిల్లాలోని యార్జెప్? నదిపై 2 జలవిద్యుత్ ప్రాజెక్టులకు, తవాంగ్?లో ఒక కన్వెన్షన్? సెంటర్?కు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 2030 నాటికి భారత్? 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మోదీ తెలిపారు.

**ఇకపై ఢిల్లీకి ఈశాన్యం దూరం కాదు**

ఇకపై ఢిల్లీ (కేంద్ర ప్రభుత్వం)కి ఈశాన్య ప్రాంతం దూరం కాదని, గత దశాబ్దకాలంలో కేంద్ర మంత్రులు ఈ ప్రాంతాన్ని కనీసం 800 సార్లు సందర్శించారని, తరచూ మారుమూల ప్రాంతాల్లో ఉంటున్నారని మోదీ అన్నారు. "ప్రధానికి నేను ఈశాన్య రాష్ట్రాలకు 70 కంటే ఎక్కువ సార్లు వచ్చాను. గతవారమే, నేను మిజోరం, మణిపూర్?, అసోంలలో పర్యటించాను. ఈశాన్యం హృదయపూర్వకంగా మాకు దూరంగా లేదు. మేము ఢిల్లీని మీ ఇంటి ముందుకు తీసుకువచ్చాం. దేశంలో మొదటిసారిగా సూర్యోదయాన్ని చూసే రాష్ట్రం అరుణాచల్?ప్రదేశ్?. దశాబ్దాల నిర్లక్ష్యం తరువాత ఇది అభివృద్ధి అనే మొదటి కిరణాలను అందుకుంటోంది" అని మోదీ వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈశాన్య రాష్ట్రాల్లోని సరిహద్దు గ్రామాలను నిర్లక్ష్యం చేశాయని, అందువల్లే ఈ ప్రాంతాల నుంచి ప్రజలు వలస వెళ్లారని మోదీ ఆరోపించారు. "వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ ద్వారా అరుణాచల్?లోని 450కి పైగా సరిహద్దు గ్రామాలకు రోడ్లు, విద్యుత్?, ఇంటర్నెట్?, పర్యాటక సౌకర్యాలను కలిగించాం. ఇవి కొత్త పర్యాటక కేంద్రాలుగా మారుతున్నాయి. అలాగే ఉడాన్ పథకం కింద మారుమూల ప్రాంతాల్లో హెలీపోర్టులను అభివృద్ధి చేస్తాం" అని మోదీ అన్నారు.

**జీఎస్టీ సంస్కరణలు**

అరుణాచల్‌ప్రదేశ్‌లో తన పర్యటన మూడు ముఖ్యమైన సందర్భాలతో అనుసంధానమైందని- అవి నవరాత్రి ప్రారంభం, జీఎస్టీ సంస్కరణల అమలు, అభివృద్ధి ప్రాజెక్టుల ఆవిష్కరణ. నయా జీఎస్టీ సంస్కరణల వల్ల పండుగ సీజన్?లో ప్రజలకు రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయి. ముఖ్యంగా మహిళలకు ఇది ఆర్థికంగా ఎంతో సహాయపడుతుంది" అని మోదీ చెప్పారు. మునుపటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పన్నులను పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపేదని, కానీ తమ ప్రభుత్వం పన్నుల భారాన్ని తగ్గించి, ప్రజలకు ఉపశమనం కల్పించదని మోదీ పేర్కొన్నారు.

# ఏం చేయాలో తెలియట్లేదు

- మామునూరు నిర్వాసితుల ఆవేదన

**టీ మీడియా ,సెప్టెంబర్ 22,వరంగల్ :**

మామునూరు ఎయిర్?పోర్ట్ ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. అదనపు భూ సేకరణ అంశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించగా సర్కారు రూ.205 కోట్లను విడుదల చేసింది. ఇప్పటికే కొంత మంది రైతుల బ్యాంకు అకౌంట్లలో పరిహారాన్ని జమ చేశారు. భూ సేకరణలో ప్రధానంగా గాడెపల్లి గ్రామంలో 12 మంది తమ నివాసాలు కోల్పోతున్నారు. ఇటీవల వారితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.విమానాశ్రయానికి అవసరమైన 949.14 ఎకరాల భూమిని అప్పగిస్తే వెంటనే పనులను ప్రారంభిస్తామని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) తేల్చి చెప్పింది. ఇప్పటికే ఉన్న 696.38 ఎకరాల స్థలం ఉండగా అదనంగా మరో 253 ఎకరాల అనువైన భూమిని రెవెన్యూ అధికారులు సర్వే పూర్తి చేసి భూ సేకరణ చేశారు.

**చర్చలు విఫలం**

ఖిలా వరంగల్ మండలంలోని గాడెపల్లి, నక్కలపల్లి, గుంటూరుపల్లి గ్రామాల పరిధిలోని రైతులకు చెందిన భూములున్నాయి. ఇందులో



గాడెపల్లి గ్రామ పరిధిలోని 175.38 ఎకరాలు ఉండగా 12 మంది తమ ఆవాసాన్ని కోల్పోతున్నారు. వాటిలో 20 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వీరికి పరిహారాన్ని అందించేందుకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, రెవెన్యూ అధికారులు పలుమార్లు గ్రామసభలు నిర్వహించడంతో పాటు బాధితులతో చర్చలు సాగించారు. కానీ చర్చలు మాత్రం సఫలం కాలేదు.

**నిర్వాసితుల డిమాండ్లు ఇవీ**

భూ నిర్వాసితుల ఇంటి స్థలాలకు గజానికి రూ.5,500 చొప్పున పరిహారం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణ పరిస్థితిని ఆధారంగా లెక్కగట్టి ఇస్తామని లేదా ప్రభుత్వం కట్టిన డబుల్ బెడ్?రూం ఇళ్లు కావాలంటే ఇస్తామని అధికారులు చెబుతున్నారు. బాధితులు తమకు దూపకుంట, స్తంభంపల్లి ప్రధాన రోడ్డు మార్గంలో గృహాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ విషయాన్ని ఇటీవల దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి కూడా తీసుకెళ్లారు.

**ఏం చేయాలో తెలియడం లేదు**

మా తాతల కాలం నుంచి ఇక్కడే జీవనం సాగిస్తున్నామని కత్తెరపల్లి రాజు తెలిపారు. ఇప్పుడు ఖాళీ చేసి వెళ్లమంటే ఏం చేయాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరితో అనుబంధం కోల్పోతామని వివరించారు. సమీపంలో అందుబాటులో ఉన్న భూముల్లో ఇళ్లు కట్టించి ఇస్తే ఇక్కడే ఉంటూ కుల వృత్తులు చేసుకుంటూ బతుకుతామని ఆయన కోరారు.

**త్వరలోనే విమానం ఎగిరే రోజులు**

నిజాం హయాంలో వాయుదూత్? విమానాలు నడిచి భారత్? చైనా యుద్ధ సమయంలో ఎన్నో కీలకమైన సేవలను అందించింది. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు ఎయిర్?పోర్ట్?కు ప్రభుత్వం ఇటీవల చేపట్టిన చర్యలతో మళ్లీ రెక్కలు రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్?క్రాఫ్ట్?లు నడుస్తున్న ఈ ఎయిర్?పోర్ట్? నుంచి మళ్లీ విమానం ఎగిరే రోజులు సమీపంలోనే ఉన్నాయి. వరంగల్? నగర అభివృద్ధికి ఇది గేమ్? ఛేంజర్? కానుంది. ఈ విమానాశ్రయ పునరుద్ధరణకు వేగంగా అడుగులు పడుతున్నాయి.

# హైదరాబాద్‌లో మరోసారి భారీ వర్షం

**వరదలో కొట్టుకుపోయిన వాహనాలు**

**టీ మీడియా ,సెప్టెంబర్ 22, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి మేఘావృతమైన ఆకాశంలో మధ్యాహ్నం తరువాత మబ్బులు కమ్ముకున్నాయి. మధ్యాహ్నం 3 తరువాత పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీవర్షం మొదలైంది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, పంజాగుట్ట, ఖైరతాబాద్, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట, ఎర్రగడ్డ, బోరబండ, సనత్‌నగర్, యూసఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్ వర్షం పడుతోంది. పంజాగుట్ట, శ్రీకృష్ణనగర్‌లో రహదారిపై వరద ప్రవహిస్తోంది. పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేటలో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**సహాయ చర్యలు చేపట్టిన హైడ్రా సిబ్బంది**

ఈ వర్షాల కారణంగా రహదారులు జలమయం అయ్యాయి. రహదారిపై భారీగా వర్షపు నీరు చేరి వాహనదారుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షం, రహదారిపై వరదతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. రాజ్‌భవన్ రహదారిలో మోకాళ్లలోతు వర్షపు నీరు చేరింది. రాజ్‌భవన్ రహదారిలో వాహనదారుల ఇబ్బందులు పడుతున్నారు. అమీర్‌పేటలో మోకాళ్ల లోతు వర్షపు



నీటిలో వాహనదారుల అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఎస్ఆర్ నగర్, మైత్రివనం మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లో మోకాళ్ల లోతు వర్షపు నీరు చేరింది. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వరద ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్?ఎంసీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టింది.

**కొట్టుకుపోయిన వాహనాలు**

బంజారాహిల్స్ రోడ్ నంబర్? 10లోని జారానగర్ కుంటను వరద ముంచెత్తింది. జారానగర్ కుంటలో పలు వాహనాలు కొట్టుకుపోయాయి. బంజారాహిల్స్ పరిధి హకీంపేటలో భారీగా వరద నీరు చేరింది. వరదలో ఆటో, ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. వరద పోటెత్తడంతో వ్యాన్ డ్రైవర్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొట్టుకుపోతున్న వ్యాన్‌ను అతి కష్టం మీద డ్రైవర్ బయటకు తెచ్చారు. బంజారాహిల్స్ పరిధి హకీంపేటలో వరద ధాటికి గోడ కుప్పకూలింది. హకీంపేటలో వరద ధాటికి విద్యుత్ స్తంభం నేలకూలింది.

**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు :**

హైదరాబాద్? - విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. దీంతో పెద్దఅంబర్‌పేట నుంచి ఎల్బీ నగర్?కు వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులు సైతం అవస్థలు పడుతున్నారు.

**25, 26 తేదీల్లో అతి భారీ అవకాశం**

ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఇవాళ ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామని అన్నారు. ఈ నెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.



# నాడి పట్టిన రైతు బిడ్డలు

## ఒకే ఊరిలో 13 మంది వైద్యులు, విద్యార్థులు

**టీ మీడియా ,సెప్టెంబర్ 22, జగిత్యాల :**

వెయ్యి మైళ్ల దూరమైనా ఒక్క అడుగుతోనే మొదలవుతుంది. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్న కోరిక ప్రతి మనిషికీ ఉంటుంది. ఇందులో మొదటి అడుగు వేసే వారు మిగతా వారికి స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలుస్తారు. అలా ఒకరిని చూసి మరొకరు పిల్లలను వైద్య విద్య చదివిస్తుండటంతో ఆ గ్రామంలో ప్రస్తుతం పది మందికి పైగా కాబోయే యువ డాక్టర్లున్నారు. జగిత్యాల రూరల్? మండలం లక్ష్మీపూర్ వ్యవసాయపరంగా గణనీయ అభివృద్ధి సాధించింది.జగిత్యాల రూరల్? మండలం రైతులు ఆధునిక పద్ధతులతో పంటల సాగును లాభసాటిగా మార్చుకున్నారు. ఈ ఊరిలో ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 13 మంది వైద్యులు, వైద్య విద్యార్థులు ఉన్నారు. ఆరేళ్ల కిందట కేవలం ఒకరే ఉండేవారు. ఒకరిని చూసి మరొకరు రైతు బిడ్డలు నాడి పట్టిన తీరు ప్రస్తుత తరానికి స్ఫూర్తిదాయకం.

**ఒకరిని చూసి మరొకరు స్ఫూర్తి పొంది**

లక్ష్మీపూర్? గ్రామంలో గతంలో ఓ వైద్యురాలుండగా, ఆరేళ్ల కిందట చదువు పూర్తి చేసిన మహేశ్ రెడ్డి అనే డాక్టర్? జగిత్యాలలోని గొల్లపల్లి రోడ్‌లో వైద్యశాల ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందిస్తున్నారు. గ్రామస్థులకు ఉచితంగా మెడికల్? టెస్టులు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక రైతు సంఘం నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి కుమార్తె శ్రేయ కరీంనగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతూ పీజీలో సీటు సాధించడానికి సిద్ధమవుతున్నారు.గడ్డం తిరుపతిరెడ్డి కుమారుడు గోవర్ధన్‌రెడ్డి నిజామాబాద్‌లో ఎంబీబీఎస్?ను పూర్తి చేసి ప్రస్తుతం పీజీకి సిద్ధమవుతున్నారు. ఎర్రవల్లి జనార్దన్ కుమారుడు శ్రీనాథ్, నేతి రమేశ్ కుమారుడు రాకేశ్, కొడిమ్యాల రమేశ్ కుమారుడు నవీన్ వైద్య విద్యను చక్కగా అభ్యసిస్తున్నారు.

**ఆలోచింపజేసిన ఆ ఘటన**

లక్ష్మీపూర్ గ్రామ జనాభా 4 వేలకు పైగా ఉంటుంది. అక్కడ రైతు కుటుంబాలే అధికం. మంచి పంట దిగుబడులతో ఇక్కడి అన్నదాతలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామానికి చెందిన కొప్పెర వెంకట్‌రెడ్డి కుమారుడు మహేశ్‌రెడ్డి ఆరేళ్ల కిందట వైద్య పూర్తి చేయడంతో రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో అతడికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇది చూసిన చాలా మంది రైతులు తమ పిల్లలను వైద్య విద్య చదివిస్తే ఎలా ఉంటుందనే ఆలోచనలో పడ్డారు.దీంతో తమ పిల్లలను ఎందుకు వైద్య విద్య చదివించకూడదని భావించారు. అలా ఒకరిని చూసి మరొకరు పిల్లలను క్రమంగా వైద్య విద్యలో చేర్చారు. పెద్దల కోరికకు తగ్గట్టుగా పిల్లలు కూడా ఎంబీబీఎస్?ను కష్టపడి చదువుతున్నారు. ప్రస్తుతం ఈ ఊరిలో డాక్టర్లు, వైద్య విద్యార్థులు మొత్తం 13 మంది ఉండగా ఇందులో చాలా మంది ప్రతిభ ఆధారంగా ఫ్రీ సీటు పొందిన వారే కావడం మరో విశేషం.

**డాక్టర్లు దేవుడి ప్రతిరూపం**

వైద్యం అంటే కేవలం వృత్తి మాత్రమే కాదు. ఎన్నో ప్రాణాలను కాపాడే గొప్ప బాధ్యత. డాక్టర్లు తమ జీవితాలను ప్రజల కోసం అంకితం చేసి, ప్రాణాలను రక్షిస్తూ భగవంతుడి ప్రతిరూపంగా కనిపిస్తారు. వ్యాధి గ్రస్థులకు ధైర్యం చెప్పి, వారి బాధలను తొలగించడానికి చాలా కృషి చేస్తారు. మానవ జీవితంలో వారి పాత్ర చాలా గొప్పది. నిస్వార్థంగా సేవ చేస్తూ, సమాజంలో ఆరోగ్యకరమైన జీవితాన్ని నిర్మించడంలో కీలకంగా వ్యవహరిస్తారు.

# ఎయిర్ఇండియా ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి..)

స్పందించింది. న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే, పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే, అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే అప్పుడు ఏం చేస్తాం?' అంటూ ధర్మాసనం ప్రశ్నించింది.గత నెల 12న ఎయిర్?ఇండియా ఏఐ-171 అనే బోయింగ్ అహ్మదాబాద్?లో టేకాఫ్? అయిన కొన్ని సెకన్లలోనే కూలిపోయింది. ఈ విమానం ఓ ఆస్పత్రి భవనంపై పడడంతో 275 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (%ూూ×దీ%) ప్రాథమిక నివేదకను నివేదికను కేంద్రానికి సమర్పించింది. ఆ నివేదికలో మానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఇంధన సరఫరా నియంత్రించే రెండు ఫ్యూయల్ స్విచ్‌లు ఆఫ్ అయినట్లు తెలిపింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్, మరో పైలట్‌ను ప్రశ్నించాడని పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు చెప్పింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు ఆ నివేదికలో వివరించింది. ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని, ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని పేర్కొంది.నివేదిక విడుదలైన తర్వాత అంతర్జాతీయ మీడియాలలో వచ్చిన కథనాలు వచ్చాయి. ఎయిర్?ఇండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు వెలువడ్డాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటువంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈ క్రమంలోనే స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ఫ్లైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు.అయితే, ఈ ఘటనకు సంబంధించి ప్రాథమిక నివేదికలో ఇంజిన్ లేదా ఎయిర్‌క్రాఫ్ట్‌లో ఎలాంటి యాంత్రిక, నిర్వహణ సమస్యలు లేవని ఇటీవల ఎయిరిండియా సీఈఓ కాంప్‌బెల్ విల్సన్ వెల్లడించారు. ఇంధన నాణ్యతలో ఎటువంటి సమస్య లేదనీ టేకాఫ్ రోల్‌లో ఎటువంటి అసాధారణత లేదని చెప్పారు. పైలట్లు వారి తప్పనిసరి ప్రీ-ఫ్లైట్ బ్రీత్ అనలైజర్‌లో ఉత్తీర్ణులయ్యారనీ, వారి వైద్య స్థితికి సంబంధించి ఎటువంటి పరిశీలనలు లేవని పేర్కొన్నారు. ఎయిరిండియా ఉద్యోగులను రాసిన ఓ లేఖలో కాంప్‌బెల్ విల్సన్ ఈ విషయాన్ని పేర్కొన్నారు. తుది నివేదిక సమర్పించే వరకు అనేక కొత్త ఊహాగానాలు వస్తూనే ఉంటాయని చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు

## ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో అల్పపీడనం

**టీ మీడియా ,సెప్టెంబర్ 22, హైదరాబాద్ బ్యూరో:**



ఉత్తర ఈశాన్య బంగాళాఖాతం ప్రాంతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో నేడు అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టం నుంచి 5.8 కి మీ ఎత్తువరకు కొనసాగుతున్నట్లు తెలిపింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడన ప్రాంతం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

**ఈ జిల్లాలలకు ఎల్లో హెచ్చరికలు జారీ**

సోమవారం కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. మంగళవారం కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్?నగర్, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

**ఈనెల 27న వాయుగుండం తీరం దాటుతుంది**

ఈ నెల 25న తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో దక్షిణ ఒడిశా ఉత్తర ఆంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈ నెల 26న వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని, ఈ వాయుగుండం దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27న తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

**ప్రాజెక్టుల్లోకి భారీగా వరద**

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు జోగులాంబ గద్వాల జిల్లా జూరాల జలశంలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులోకి 2 లక్షల 29వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి చేరుతుండగా, 2 లక్ష 26 వేల క్యూసెక్కులు నీటిని శ్రీశైలం ప్రాజెక్టులోకి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 9.65 టీఎంసీలు కాగా ప్రస్తుత 8.107 టీఎంసీలుగా ఉంది.

**తడుచుకుంటూ దర్శనానికి**

కరీంనగర్?లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలో సోమవారం కురిసిన వర్షంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. వర్షం ఆగకుండ అరగంట పాటు కురవడంతో దర్శనానికి వచ్చిన భక్తులు తడుచుకుంటూ వెళ్లారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి జలాశయంలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.

శ్రీరామ్ సాగర్ నుంచి లక్షా 50వేల క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుంచి లక్షా 5వేల 62 క్యూసెక్కులు, నది పరివాహక ప్రాంతాల నుంచి 2లక్షల 19వేల 90 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. దీంతో ప్రాజెక్టు 30 గేట్లు తెరిచి 3లక్షల 15వేల 307 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 20.175 టీఎంసీల కాగా, ప్రస్తుతం 19.92 టీఎంసీల నిలువ ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 148 అడుగులు కాగా ప్రస్తుతం 147.91 అడుగులకు చేరుకుంది. పరివాహక ప్రాంతాలలో ఉన్న గ్రామాలు ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.